క్లుప్తంగా

ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీ



మొక్క నాటుతున్న డీఏవో భాగ్యలక్ష్మి

ఇల్లందకుంట: మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి బుధవారం తనిఖీ చేశారు. యూరియా నిల్వ, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా ఇల్లందకుంట, సిరిసేడు, బూజునూరు రైతువేదికల వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఈవోలు రాకేశ్, మమత, సంపత్ ఫర్టిలైజర్స్ యజమానులు, రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలని వినతి



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

శంకరపట్నం: ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలని బీజేపీ నాయకులు ఎంపీడీవో కృష్ణప్రసాద్‌కు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రధానమంత్రి ఆవాస్‌యోజన నిధులు అందిస్తుండడంతో పథకంలో ప్రధాని మోదీ చిత్రపటం ముద్రించాలని డిమాండ్ చేశారు. ఇళ్లకు ముగ్గు, ప్రొసీడింగ్‌లు కాంగ్రెస్ నాయకులు అందిస్తున్నారని, కార్యదర్శులు కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రొసిడీంగ్ పంపిణీ చేయడం ఆపివేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అనిల్, జిల్లా ప్రధానకార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి, దండు కొంరయ్య,జైపాల్, నరేందర్, రాజిరెడ్డి, జగ్గారెడ్డి, సారయ్య, సాగర్, శ్రీనివాస్, అశోక్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



దాతలు, ఆలయ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న భాస్కర్

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ మదిలేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి దాతలు బేతెల్లి రాజేందర్‌రెడ్డి, పర్ల రాజు, తెలంగాణ రజక సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి సమ్మరాజు, రజక సంఘం అధ్యక్షుడు లింగంపల్లి అనిల్, సభ్యులను బుధవారం తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హస్నండ్ల భాస్కర్ ఆలయ ఆవరణలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బేతెల్లి రాజేందర్‌రెడ్డి, ఎల్‌బీసీ లయన్స్ క్లబ్ మెంబర్ పర్ల రాజు, రజక సంఘం సభ్యులు లింగంపల్లి లస్మయ్య, లింగంపల్లి ధర్మయ్య, లింగంపల్లి నర్సయ్య, లింగంపల్లి మారుతి, లింగంపల్లి బెజ్జంకి నర్సయ్య, లింగంపల్లి నాగరాజు, లింగంపల్లి అజయ్, లింగంపల్లి అఖిలాశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న స్నేహితులు

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తికి చెందిన కూన సాయిబాబా ఇటీవల మృతిచెందాడు. ఆయన కూతురు పైచదువులకు స్నేహితులు బుధవారం రూ.26,000 అందించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇటీవల సాయిబాబా వైద్య ఖర్చుల నిమిత్తం సుమారు లక్ష రూపాయలు సమకూర్చారు. సాయం చేసిన వారిలో సదాశివ, చిన్నస్వామి, శ్రీనివాస్, మోహన్, జనార్దన్, డి. బాబు, శ్రీనివాస్, హన్మాండ్లు, శ్రీనివాస్, రాజు ఉన్నారు.

యూపీఎస్‌సీ జిల్లాస్థాయి ధర్నా వాయిదా

కరీంనగర్: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యూపీఎస్‌సీ మూడు దశల పోరాట కార్యక్రమంలో రెండో దశ ఉద్యమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 1న జరిగే జిల్లాస్థాయి ధర్నాలు ఆగస్టు 5కు వాయిదా వేసినట్లు యూపీఎస్‌సీ స్టీరింగ్ కమిటీ సభ్యులు అవాల నరహరి, చకినాల రాంమోహన్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో ఆగస్టు 4 వరకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతున్నందున ఆగస్టు 1 నుంచి 5కు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యాభిమానులు 5న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



చెరువు సమీపంలో పీహెచ్‌సీ నిర్మాణం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏళ్ల క్రితం చెరువు సమీపంలో నిర్మించారు. వర్షాకాలంలో పీహెచ్‌సీ చుట్టూ మోకాళ్ల లోతు చెరువు నీరు చేరుతుంది. దీంతో వైద్య సిబ్బంది, రోగులకు తిప్పలు తప్పడంలేదు. దీనికి తోడు ఆసుపత్రి భవనం చుట్టూ ప్రహరీ లేకపోవడంతో వర్షం నీటితోపాటు పాములు, కీటకాలు ఆసుపత్రి లోపలికి వస్తుండటంతో వైద్య సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. వేరే ప్రాంతంలో పీహెచ్‌సీ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

నిర్మించినా నిష్ఫలం

- ప్రారంభోత్సవానికి నోచుకోని పల్లె దవాఖానాలు
- జీపీ భవనాల్లో వైద్యసేవలు నిర్వహణ
- ప్రభుత్వాలు మారిన మారని తీరు
- ప్రజాధనం వృథా, ఇబ్బందిపడుతున్న రోగులు, వైద్య సిబ్బంది



ఇల్లందకుంట: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం పల్లె దవాఖానల పేరుతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను నిర్మించింది. ఇందులో భాగంగా మండలంలోని సీతంపేట, కనగర్తిలో శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ పథకం కింద దవాఖానలు నిర్మించారు. అయినా పనులు పూర్తయి నాలుగున్నరేళ్లు గడిచినప్పటికీ దవాఖానాలు ప్రారంభానికి నోచుకోవడంలేదు. అరకొర వసతులతో గ్రామపంచాయతీ భవనాల్లో తాత్కాలికంగా వైద్యసేవలు అందిస్తున్నారు. నాయకులు, అధికారుల మధ్య సమన్వయ లోపంతో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలు నిరుపయోగంగా మారడంతోపాటు శిథిలావస్థలోకి చేరుకుంటున్నాయి. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాధనం వృథా

రూ.లక్షలు వెచ్చించి భవనం నిర్మించినా నిరుపయోగంగా ఉంటోందని, ప్రజాధనం వృథా అవుతుందని పాలకులు, అధికారులు ఏమీ పట్టనట్టు ఉండటం ఏంటని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం పూర్తయిన పల్లె దవాఖానాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంపై కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



సమస్యకు పరిష్కారం చూపాలి

సీతంపేటలో పల్లె దవాఖాన భవనం ప్రారంభించడానికి వచ్చిన అధికారులకు ప్రతిసారి షాక్ తగులుతోంది. దవాఖాన కోసం భూమి అమ్మినా ఓ కుటుంబం ప్రారంభాన్ని అడ్డుకోవడమే ప్రధాన కారణం. ఇటీవల స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పల్లె దవాఖానను ప్రారంభించడానికి వచ్చిన అధికారులను కుటుంబ సభ్యుడు అడ్డుకొని ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. పలుమార్లు అధికారులపై దాడికి యత్నించిన సంఘటనలు ఉన్నాయి. చేసేదేమిలేక వెనుతిరిగి పోవాల్సివస్తోందని అధికారులు తెలుపుతున్నారు. మార్కెట్ రేటుకు భూమి విక్రయించాదని గ్రామపెద్దలు తెలిపారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు, నాయకులు చోద్యం చూస్తున్నారు.

నష్టపరిహారం ఇవ్వాలి

హాస్పిటల్ కోసం భూమి విక్రయిస్తే ఆసుపత్రిలో ఉద్యోగం ఇప్పిస్తామని గ్రామపెద్దలు తీర్మానం చేశారు. మార్కెట్ ధర కంటే తక్కువకే భూమి విక్రయించాను. ప్రస్తుతం ఏం సంబంధంలేనట్లు ప్రవర్తిస్తున్నారు. నష్టపరిహారంగా రూ.ఐదు లక్షలు ఇవ్వాలి

– గుండ్ల కుమారస్వామి, సీతంపేట

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

సీతంపేటలో పల్లె దవాఖానను ప్రారంభించడానికి ఓ కుటుంబం అడ్డుపడుతోంది. గతంలో పలుమార్లు అధికారులు, వైద్యసిబ్బందిపై దాడికి ప్రయత్నించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– తులసీదాస్, డాక్టర్, ఇల్లందకుంట పీహెచ్‌సీ

వైభవంగా నీలకంఠస్వామి విగ్రహ ప్రతిష్ఠ

రామడుగు: మండలంలోని వెలిచాల పరిధి గుడ్డివెలుగులపల్లి గ్రామంలో నిర్మించిన శ్రీనీలకంఠస్వామి ఆలయంలో బుధవారం వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివారి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరు కాగా వేదపండితులు ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం గ్రామంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజీ హరీశ్, ఎంపీడీవో రాజేశ్వరీ, ఎంపీవో శ్రావణ్‌కుమార్, ఏపీవో మాజీ ఎంపీపీ నర్సింగరావు, మాజీ సర్పంచ్‌లు కాడె శంకర్, కోల రమేశ్, ఆలయ కమిటీ చైర్మన్ బట్టూరి మైసలింగహరన్, గౌరవాధ్యక్షుడు బట్టూరి సారంగహరన్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పూజల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కాంగ్రెస్‌లో చేరిక

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కర్రె శ్రీనివాస్ బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముద్దసాని రంగయ్య, ముద్దం తిరుపతిగౌడ్, నిజానపురం చందు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, మునిగాల చందు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత



సాక్షి స్పందన

శంకరపట్నం: మండలంలోని రాజాపూర్–కాచాపూర్ రోడ్డుపై గుంతలను బుధవారం కాచాపూర్ మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి పూడ్చివేయించారు. గుంతల రోడ్డుతో నిలిచిన బస్సు సర్వీస్ అనే కథనం మంగళవారం 'సాక్షి'లో ప్రచురితమైంది. స్పందించిన మాజీ సర్పంచ్ సొంతంగా గుంతల్లో మట్టి పోయించాడు. దీంతో బుధవారం నుంచి బస్సు సర్వీస్ పునఃప్రారంభమైంది.

రామడుగు సమీపంలో...

రామడుగు: మండల కేంద్రం సమీపంలోని నూతన బ్రిడ్జి వద్ద ఏర్పడిన గుంతలను బుధవారం కాంగ్రెస్ నాయకులు పూడ్చివేయించారు. సమస్యను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి పలువురు తీసుకెళ్లడంతో గుంతలు పూడ్చివేయాలని స్థానిక నాయకులకు సూచించారు. ఎస్సై రాజు, నాయకులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

హుజూరాబాద్: ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రధాన ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఎస్డీఎఫ్ ద్వారా హుజూరాబాద్,జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులు కేటాయించామన్నారు. శానిటేషన్, మెయింటనెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆసుపత్రి అధికారులకు సూచించారు. సాధారణ డెలివరీలతోపాటు రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. హాస్పిటల్ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తామని, డాక్టర్ల కొరత లేకుండా కలెక్టర్, డీఎంహెచ్‌వో మాట్లాడామని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను సూపరింటెండెంట్ నారాయణరెడ్డిని అడిగి తెలుసుకున్నారు.



వివరాలు తెలుసుకుంటున్న వొడితెల ప్రణవ్

పీహెచ్‌సీ తనిఖీ



శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ ఆరోగ్య ఉపకేంద్రాన్ని బుధవారం డీఐవో సాజిదా తనిఖీ చేశారు. వ్యాక్సినేషన్, రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి

కరీంనగర్: రిటైరైన ఉద్యోగులకు వెంటనే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక గణాంకభవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఎం.బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. పెన్షన్‌దారులందరికీ ఈహెచ్‌వో స్కీమ్ ద్వారా కార్పొరేట్ వైద్యశాలల్లో నగదురహిత వైద్యమందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శిగా పద్మరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా కె.రాజమల్లు, ఉపాధ్యక్షులుగా పి.లచ్చయ్య, బి.గంగాధర్, సీహెచ్ రమణాచారి, పి.శంకర్, డి.రాజమణి, బి.మల్లారెడ్డి, చొక్కారెడ్డి, కార్యదర్శులుగా సంతోష్‌కుమార్, మునీర్ అహ్మద్, శంకరయ్య, వాసుదేవ్, బాపురెడ్డి, రవీందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దామోదర్, ఈసీ సభ్యులుగా మల్లేశం, హన్మంతరావు, మధుసూదన్‌రావు, రవీందర్‌రెడ్డి, బాలకృష్ణ ఎన్నికయ్యారు. రాష్ట్ర, జిల్లా బాధ్యులు పెంటయ్య, వీరస్వామి, మనోహర్, సుధీర్‌బాబు, చక్రపాణి, పోలీసు అధికారుల పెన్షనర్స్ వెల్ఫేర్ సంఘం బాధ్యులు సీహెచ్ రాజమౌళి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ఆర్థిక చేయూత



శంకరపట్నం: మండలంలోని రాజాపూర్ గ్రామానికి చెందిన ఆశాకార్యకర్త భాగ్యలక్ష్మి గుండెపోటుతో మృతిచెందింది. వైద్యాధికారి శ్రావణ్, సిబ్బంది రూ.51 వేలు జమ చేసి బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

హుజూరాబాద్: పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్‌లో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్కూల్ కరస్పాండెంట్ వేణుమాధవ్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలుతాయని, జాగ్రత్తలతోపాటు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

హుజూరాబాద్: ఎస్సీ హాస్టల్ వార్డెన్‌ను విధుల్లో నుంచి తొలగించాలని టీవీవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్రీధర్‌రెడ్డి బుధవారం ప్రకటనలో కోరారు. హాస్టల్‌కు సరిగా రాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని, వార్డెన్ లేకపోవడంతో విద్యార్థులకు రక్షణ లేకుండాపోతోందని, విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, ఈ విషయంపై ప్రజావాణిలో జిల్లా ఎస్సీ అధికారికి ఫిర్యాదు చేశామన్నారు. హాస్టల్‌లో ఇటీవల జరిగిన పరిణామాలపై ఫిర్యాదు చేశామన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

రామడుగు: మండలంలోని కొక్కెరకుంట గ్రామానికి చెందిన గీత కార్మికుండు పొన్నం తిరుపతి(50) తాటిచెట్టు పైనుంచి పడటంతో తీవ్ర గాయాలయ్యాయని గ్రామస్తులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా అదుపు తప్పి కిందపడిపోయాడని, తోటి కార్మికులు చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

12 మందికి జరిమానా

శంకరపట్నం: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన 12 మందికి హుజూరాబాద్ న్యాయమూర్తి రూ.15 వేల జరిమానా వేశారని ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపినవారిని హుజూరాబాద్ కోర్టులో బుధవారం ప్రవేశపెట్టగా జడ్జి జరిమానా విధించారని వివరించారు.

ఆధ్యాత్మిక సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



హుజూరాబాద్: పట్టణంలో ఆగస్టు 9, 10వ తేదీల్లో జరిగే తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ఆధ్మాతిక సదస్సును విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ కోరారు. బుధవారం సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. యువతను ఇస్లాం నుంచి తప్పుదారి పట్టించి, విద్యావంతులను ప్రలోభాలకు గురిచేసే ఇస్లాం వ్యతిరేక వర్గాల నుంచి ముస్లింలను అప్రమత్తం చేయడానికి, ఈమాన్ విశ్వాసాన్ని సురక్షితంగా ఉంచడానికి ఆధ్యాత్మిక సదస్సు ఉపయోగపడుతుందన్నారు. సదస్సుకు ముస్లింలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ఆయా మసీదుల ముఫ్తీర్లు, ఇమామ్‌లు పాల్గొన్నారు.



వీణవంక: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి బ్రాహ్మణపల్లి క్రాసింగ్ వరకు ప్రధాన రోడ్డు ప్రమాదకరంగా ఉంది. వంతెన వద్ద గుంతలు ఏర్పడటంతో గమనించకుండా వెళ్తున్న వాహనాలు ధ్వంసమవుతున్నాయని వాపోతున్నారు. నిత్యం వందలాది వాహనాలు ఈ దారి గుండా జమ్మికుంట, కరీంనగర్‌కు వెళ్తుంటాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతలు పూడ్చివేయించాలని వాహనదారులు, ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రవీందర్, హుజూరాబాద్ డివిజన్ అధికారి, సెల్ నం.94408 18419

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న దంపతులు

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట శ్రీ మానసాదేవి ఆలయానికి చొక్కారావుపల్లె గ్రామానికి చెందిన గుండ్రెడి తిరుమలరవీందర్‌రెడ్డి దంపతులు రెండు తులాల బంగారం ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం విరాళంగా అందజేశారు. గతంలో మూడు తులాల బంగారంతో పాటు రూ.లక్ష విరాళంగా అందజేశారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దంపతులను సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు బద్దం చిన్న నర్సింహారెడ్డి, చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు పెండ్యాల అమర్నాథ్ శర్మ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఏలేటి స్వప్న, బద్దం మల్లారెడ్డి, కర్నె లక్ష్మణ్, ఆడెపు రవీందర్, మునీందర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

చిగురుమామిడి: చిగురుమామిడి శివారులోని శ్రీపొంబండ పంచముఖాంజనేయస్వామి ఆలయంలో బుధవారం శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు పూజారులు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం పూజారి మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి భక్తులు సహకారం అందించాలని కోరారు.

మార్కెట్‌లోకి కొత్త కారు



కారు వద్ద డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పురుషోత్తం

విద్యానగర్(కరీంనగర్): కియా మోటర్స్ సంస్థ రూపొందించిన కియా క్యారేన్స్ క్లావిస్ ఈవీ నూతన మోడల్ కారును బుధవారం కరీంనగర్‌లోని మాలిక్ కియా షోరూంలో కరీంనగర్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పురుషోత్తం కరీంనగర్ మార్కెట్లోకి విడుదల చేశారు. షోరూం మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ మాలిక్, సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా దర్యాప్తు జరపాలి



కరీంనగర్‌క్రైం: చొప్పదండికి చెందిన శ్రావణ్ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా.. అతడి మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. శ్రావణ్ మృతికి కారకులైన సీబీ శ్రీలత, నీలిమ, వినోద, పసన్నకుమార్, ప్రవీణ్‌కుమార్, నవీన్‌కుమార్, మధును అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. పారదర్శకంగా దర్యాప్తు జరిపి నిందితులను వెంటనే అరెస్టు చేసేలా చర్యలు తీసుకోవాలని హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

సిద్ధార్థలో వన మహోత్సవం

కరీంనగర్‌స్పోర్ట్స్: రాష్ట్ర ప్రభుత్వం మొక్కలను నాటి పర్యావరణాన్ని సంరక్షించాలన్న పిలుపు మేరకు మంకమ్మతోటలోని సిద్ధార్థ విద్యాసంస్థల్లో బుధవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి, విద్యార్థులు పాఠశాల మైదానంలో మొక్కలు నాటారు. కాలనీ ప్రజలను చైతన్యపరిచేందుకు మంకమ్మతోటలోని వీధుల్లో నినాదాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం తెలంగాణ చౌక్‌లో మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఉద్దేశిస్తూ విద్యార్థులు చేసిన ఫ్లాష్‌మాబ్ ఆకట్టుకుంది. శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి మొక్కను నాటడమే కాకుండా సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. పాఠశాల డైరెక్టర్ దాసరి స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

రైతులు నష్టపోవద్దు

ఇల్లందకుంట: మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ రైతుసంఘం మండల మహాసభ శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నూతన మార్కెట్ చట్టాన్ని ఉపసంహరించడంతోపాటు పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని, ఉపాధి కూలీల వేతనం రూ.ఆరువందలకు పెంచాలని, విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ పాలసీతో రైతులు నష్టపోతారని, పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. నాయకులు రాము, అనిల్, రవి, రమేష్, కౌశిక్, వెంకటేశ్వ ర్లు, సురేష్, కుమార్, ప్రశాంత్, ఎల్లయ్య, శ్రీకాంత్ , తిరుపతి, మల్లయ్య పాల్గొన్నారు.

'అసభ్యకరంగా మాట్లాడడం సరికాదు'

జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌పై మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్నేని సత్యనారాయణరావు అసభ్యకరంగా మాట్లాడటం సరికాదని పార్టీ బ్లాక్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఖండించారు. బుధవారం పట్టణంలో మాట్లాడారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, జిల్లా నాయకులు గూడెపు సారంగపాణి, సాయిని రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, నాయకులు సలీం, పింగిళి రాకేష్, చంద్రగిరి శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, సదానందం, మహేశ్, అయోధ్య, దొగ్గల భాస్కర్, బుర్రకుమార్, పాతకాల అనిల్, మ్యాకమల్ల అశోక్‌తదితరులు పాల్గొన్నారు.